# శ్రీకర శుభకర సుందర రూపుడు

శ్రీకర శుభకర సుందర రూపుని అందచందములను
దర్శించగ దరి చేరినవారలు ధన్యులౌదురిలను ||

నిరాకర నిర్గుణమే ధనమగు వేషము దాల్చినది
ప్రేమానందపు అందములమరిన ప్రేమస్వరూపమది ||

మోహనరూపము మణిమయతేజము మానసములదోచు
చూసినవారికి చూపుల నిలచి, చిన్మయముగ ద్రోచు ||

చీకటి చింతలు చిదిమివేయు చిరునవ్వుల దివ్వెలతో
చింతవలదు నా చెంతకు రమ్మని పిలిచెను సైగలతో ||

వాంగ్మయ బ్రహ్మము వాక్కున నిలిచెను మెహెర్ శ్రీ వరమై
అందమునంతా సాహిత్యములో చూపెను అక్షరుడై ||

మేలుకొలుపగా భూమిని వెలసెను మేటి దైవమిలలో
మేహెర్ బాబా సములు లేరని భక్తి భావనముతో ||